# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** 17వ లోక్‌సభ సమావేశాలు ఏ రోజున ప్రారంభమయ్యాయి? (స్వాతంత్ర్యం వచ్చాక అత్యధికంగా 78 మంది మహిళా ఎంపీలు లోక్‌సభకు ఎంపికయ్యారు.)

1) 2019 జూన్ 17 2) 2019 జూన్ 18

3) 2019 జూన్ 20 4) 2019 జూన్ 21

**2.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

I) 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అనే అంశంపై చర్చించేందుకు ప్రధాని నరేంద్రమోదీ 2019 జూన్ 19న దిల్లీలోని పార్లమెంట్ గ్రంథాలయ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జమిలి ఎన్నికలతో పాటు, ఈ ఏడాది జరగనున్న మహాత్మాగాంధీ 150వ జయంతి, 2022లో జరగనున్న భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవాలపై చర్చించారు. పార్లమెంట్ సమావేశాల నిర్వహణ, ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిపై కూడా చర్చించారు.

II) దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఒక కమిటీ ఏర్పాటుకు నిర్ణయించినట్లు ప్రధాని మోదీ ప్రకటించారు.

III) దేశంలో చివరిసారి 1967లో ఏకకాల ఎన్నికలు జరిగాయి. అప్పట్లో కొన్ని రాష్ట్రాల్లో ఏర్పాటైన సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాలు అర్ధాంతరంగా కుప్పకూలడం వల్ల జమిలి పద్ధతి అటకెక్కింది.

IV) జమిలి ఎన్నికల పునరుద్ధరణను 1983లో ఎన్నికల సంఘం ప్రతిపాదించింది. ఒకటిన్నర దశాబ్దాల తర్వాత 1999లో ఆ ఆలోచనను లా కమిషన్ సమర్థించింది. 2015 డిసెంబరులో సుదర్శన్ నాచియప్పన్ సారథ్యంలోని పార్లమెంటరీ స్థాయీ సంఘం సైతం లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించింది.

1) I మాత్రమే 2) I, II మాత్రమే 3) I, II, III మాత్రమే 4) అన్నీ

**3.** ప్రతిష్ఠాత్మక క్వాక్వారెల్లి సైమండ్స్ (క్యూఎస్) ప్రపంచ యూనివర్సిటీల ర్యాంకింగ్ జాబితాలో టాప్ 200లో మన దేశానికి చెందిన మూడు ప్రముఖ విద్యా సంస్థలు చోటు పొందాయి. కిందివాటిలో జాబితాలో చోటు పొందని సంస్థ ఏది?

1) ఐఐటీ బాంబే 2) ఐఐటీ దిల్లీ

3) ఐఐటీ ఖరగ్‌పూర్ 4) ఐఐఎస్‌సీ బెంగళూరు

**సమాధానాలు:** 1-1; 2-4; 3-3

## అంతర్జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

I) గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతంలో హోర్ముజ్ జలసంధి వద్ద ఇటీవల నార్వే, జపాన్‌కు చెందిన రెండు నౌకలు దాడులకు గురైన ఘటన అంతర్జాతీయంగా సంచలనం సృష్టించింది. ఇరాన్ దక్షిణ తీరానికి 25 నాటికల్ మైళ్ల దూరంలో సింధుశాఖను దాటిన తర్వాత ఆసియా దిశగా ప్రయాణిస్తున్న ఆ నౌకల్లో పేలుళ్లు సంభవించాయి.

II) ఈ ఘటనకు ఇరాన్‌దే బాధ్యత అని అమెరికా ఆరోపిస్తుండగా ఉద్దేశపూర్వకంగానే తమపై నిందలు మోపుతున్నారని ఇరాన్ పేర్కొంటోంది. అమెరికా ఆంక్షలు, బెదిరింపుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసేస్తామని ఇరాన్ హెచ్చరించింది. జలసంధి రక్షణ బాధ్యత ప్రస్తుతం ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నావికా విభాగం పర్యవేక్షణలో ఉంది.

III) హోర్ముజ్ జల సంధి ఇరాన్-ఒమన్ మధ్య ఉంది. గల్ఫ్ దేశాలకు ఈ మార్గం నుంచే నిత్యావసరాలు చేరతాయి. దీని ద్వారా 2018లో రోజుకు 1.74 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగినట్లు అంచనా.

IV) అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను ఉపశమింపజేయడమే లక్ష్యంగా జపాన్ ప్రధానమంత్రి షింజోఅబే ఇటీవల ఇరాన్‌ను సందర్శించారు.

1) I, II మాత్రమే 2) I, III మాత్రమే 3) I, II, III మాత్రమే 4) అన్నీ

**2.** ఫుట్‌బాల్ క్రీడాభిమానులు ఒకచోట చేరి టీవీలో మ్యాచ్ చూస్తుండగా వారిపై బొకోహరాం ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేయడంతో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఏ దేశంలో జరిగింది?

1) అర్జెంటీనా 2) నైజీరియా 3) కెన్యా 4) ఈజిప్ట్

**3.** మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవడమే లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ 2019 జూన్ 18న ఫ్లోరిడాలో ఏ నినాదంతో తన ప్రచారాన్ని ప్రారంభించారు?

1) మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ 2) ద వరల్డ్ ఈజ్ వాచింగ్ టువార్డ్స్ అమెరికా

3) కీప్ అమెరికా గ్రేట్ 4) అమెరికా అండ్ అమెరికన్స్ ఫస్ట్

**4.** ఏ దేశాల్లోని మిత్రిబా, టర్‌బత్‌లు ప్రపంచంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైన ప్రదేశాల జాబితాలో వరుసగా 3, 4 స్థానాల్లో నిలిచినట్లు ఇటీవల ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) వెల్లడించింది? (మిత్రిబాలో 2016 జులై 21న 53.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, టర్‌బత్‌లో 2017 మే 28న 53.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు సంస్థ తెలిపింది. 1913లో కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీలో 56.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దీన్ని ప్రపంచంలోనే అత్యంత అధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతంగా గుర్తించారు. రెండో స్థానంలో ట్యునీషియాలోని కెబిలి ప్రాంతం నిలిచింది. ఇక్కడ 1931 జులై 7న 55 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.)

1) ఇరాన్, సౌదీ అరేబియా 2) కువైట్, పాకిస్థాన్

3) టర్కీ, ఇండోనేషియా 4) దక్షిణాఫ్రికా, ఇరాక్

**సమాధానాలు:** 1-4; 2-2; 3-3; 4-2.

## రాష్ట్రీయం

**1.** ఇండియన్ ఓషన్ ట్యూనా కమిషన్ (ఐఓటీసీ) 23వ అంతర్జాతీయ సమావేశాలను 2019 జూన్‌లో ఎక్కడ నిర్వహించారు? (ఈ సమావేశాల్లో ట్యూనా చేపల వ్యాపారంపై 31 దేశాలకు చెందిన ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. చేపల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ రెండో స్థానంలో ఉండగా, చైనా తొలి స్థానంలో ఉంది.)

1) విశాఖపట్నం 2) హైదరాబాద్ 3) చెన్నై 4) కోల్‌కతా

**2.** విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారిగా ఎవరు నియమితులయ్యారు? (2019 జూన్ 15, 16, 17 తేదీల్లో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కృష్ణా తీరంలో ఉన్న గణపతి సచ్చిదానంద ఆశ్రమంలో శారదాపీఠం ఉత్తరాధికారి నియామక కార్యక్రమం జరిగింది. చివరిరోజు కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉత్తరాధికారిగా నియమితులైన ఈయన అసలు పేరు కిరణ్‌కుమార్ శర్మ)

1) స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి 2) స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి

3) దత్తవిజయేంద్ర సరస్వతీ స్వామి 4) చంద్రశేఖరానందేంద్ర సరస్వతీ స్వామి

**3.** దేశంలోనే తొలిసారిగా కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు డిజైన్ కోసం తెలంగాణ సర్కారు అత్యాధునిక లైడార్ సర్వేను ఎప్పుడు చేపట్టింది? (29 రోజుల పాటు 112 గంటలు, 3550 చ.కి.మీ. పరిధిలో సర్వే చేసి గోదావరి సాంకేతిక గుట్టును బయటకు తీశారు. అందులో భాగంగానే అత్యధిక నీటి లభ్యత ఉన్న ప్రాంతంగా మేడిగడ్డను గుర్తించి అక్కడ ప్రధాన బ్యారేజ్ నిర్మాణాన్ని చేపట్టారు)

1) 2015 ఏప్రిల్ 2) 2015 జూన్ 3) 2015 ఆగస్టు 4) 2015 అక్టోబరు

**4.** జాతీయ తీర ప్రాంత పరిశోధన కేంద్రం (ఎన్‌సీసీఆర్) నివేదిక ప్రకారం 1990 నుంచి 2016 వరకు 26 ఏళ్లలో వివిధ కారణాలతో దేశ తూర్పు, పశ్చిమ తీరాల్లో కలిపి ఎంత మొత్తం తీర భూమి సముద్రంలో కలిసిపోయింది? (అత్యధికంగా పశ్చిమ్‌బంగాలో 99.05 చ.కి.మీ. మేర భూమి మునిగిపోయింది. రెండో స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 44.83 చ.కి.మీ. తీర భూమి సముద్రంలో కలిసిపోయింది.)

1) 234.25 చ.కి.మీ. 2) 284.25 చ.కి.మీ. 3) 334.25 చ.కి.మీ. 4) 384.25 చ.కి.మీ.

**5.** రాజన్న బడిబాట కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు నిర్వహించారు? ('ఉన్న స్థితి నుంచి.... ఉన్నత స్థితికి' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 2019 జూన్ 14న గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం పెనుమాకలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.)

1) జూన్ 12-15 2) జూన్ 13-5 3) జూన్ 11-14 4) జూన్ 11-15

**సమాధానాలు:** 1-2; 2-1; 3-3; 4-1; 5-1

## ఇతరాలు

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

I) 2019 జూన్ 14న త్రిపుర రాజధాని అగర్తలలో బాల సాహిత్య పురస్కార్- 2019, యువ పురస్కార్- 2019లను కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర కంబారా ప్రకటించారు. 22 మందికి బాల సాహిత్య పురస్కారాలు, 23 మందికి యువ పురస్కారాలు ప్రకటించారు.

II) తెలుగు భాషలో బాల సాహిత్య పురస్కార్- 2019కి విజయనగరం జిల్లాకు చెందిన రచయిత బెలగం భీమేశ్వరరావు ఎంపికయ్యారు. ఈయన రచన 'తాత మాట వరాల మూట' చిన్న కథల పుస్తకానికి గాను ఈ పురస్కారం దక్కింది.

III) 35 ఏళ్ల లోపు రచయితలకు ఇచ్చే సాహిత్య అకాడమీ యువ పురస్కారం- 2019కి నల్గొండ జిల్లాకు చెందిన రచయిత గడ్డం మోహన్‌రావు ఎంపికయ్యారు. ఈయన రచించిన 'కొంగవాలు కత్తి' నవల అవార్డుకి ఎంపికైంది. ఈయన చిందు, జాంబవపురాణం, నేను చిందేస్తే అనే పుస్తకాలను కూడా రచించారు.

IV) డోగ్రీ భాషలో పద్మ సచిదేవ రచించిన కవితలను 'గుప్పెడు సూర్యుడు.. మరికొన్ని కవితలు' పేరిట తెలుగులో అనువదించినందుకు గాను సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావుకు ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారాన్ని తాజాగా అగర్తలలో ప్రదానం చేశారు. చంద్రశేఖర కంబారా పురస్కార జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదును కృష్ణారావుకు అందజేశారు.

1) I మాత్రమే 2) I, II మాత్రమే 3) I, II, III మాత్రమే 4) అన్నీ

**2.** ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఏప్రిల్ 21 2) మే 21 3) జూన్ 21 4) జులై 21

**3.** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) సిరీస్ ఫైనల్స్ టోర్నమెంట్‌లో భారత పురుషుల హాకీ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. టోర్నీ ఫైనల్లో భారత జట్టు ఎన్ని గోల్స్ తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది? (తుది ఫలితంతో సంబంధం లేకుండా భారత్, దక్షిణాఫ్రికా జట్లు ఈ ఏడాది అక్టోబరు-నవంబరులో జరిగే టోక్యో ఒలింపిక్స్ క్వాలిఫైయింగ్ టోర్నమెంట్‌కు అర్హత సాధించాయి.)

1) 2-1 2) 3-1 3) 4-1 4) 5-1

**4.** ఏడాది పాటు జరిగిన యుద్ధ విమానాల శిక్షణలో అన్ని విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 152 మందిలో టాపర్‌గా నిలిచిన ఆంధ్రప్రదేశ్ యువకుడెవరు?

1) ఆర్. మోహన్ రెడ్డి 2) జి. నవీన్‌కుమార్ రెడ్డి

3) కె. సుధాకర్ రెడ్డి 4) ఎల్. రామేశ్వర్ రెడ్డి

**సమాధానాలు:** 1-4; 2-3; 3-4; 4-2.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**